అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరేస్తే చర్యలు

బొంరాస్‌పేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఎవరైనా డ్రోన్‌లు ఎగరేస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ అబ్దుల్ రవూఫ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూకొన్ని రోజులుగా లగచర్ల గ్రామంతో పాటు పరిసరగ్రామాల్లో రాత్రి 7 నుంచి 11 గంటల వరకు అనుమతులు లేకుండా డ్రోన్‌లు తిరుగుతున్నాయన్నారు. స్థానికులు ఫిర్యాదుతో గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

క్రాప్ సర్వేపై పునరాలోచించాలి

ఇతర రాష్ట్రాల్లో ఏజెన్సీల చేత నిర్వహిస్తున్న సర్వే

ఏఈవోల రాష్ట్ర అడహక్ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్

శామీర్‌పేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ఇతర రాష్ట్రాల్లో ఏజెన్సీల ద్వారా పంటల సర్వే నిర్వహిస్తుంటే తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా ఏఈఓల చేత సర్వే నిర్వహిస్తోందని ఏఈవోల రాష్ట్ర అడహక్ కమిటీ చైర్మన్ బాదావత్ రాజ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. ఈ విషయమై 167 మంది ఏఈఓలను ప్రభుత్వం తొలగించిన సందర్భంగా వారిని విధుల్లోకి తీసుకోవాలని బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్, కమిషనర్ కార్యాలయం వద్ద ఏఈఓలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్లో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అడహక్ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 167 మంది ఏఈఓలపై ప్రభుత్వం వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



గీతాంజలి కళాశాలలో పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

గ్రూప్-1 మెయిన్స్ పరిశీలన

కీసర, అక్టోబర్ 23(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మూడో రోజు సందర్భంగా కలెక్టర్ గౌతమ్ చీర్యాల్‌లోని గీతాంజలి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష నిర్వహణ, కేంద్రంలో ఏర్పాట్లపై ఆరా తీశారు. సీసీ కెమెరాల పనితీరుపై సంబంధిత అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. మొత్తం 936మంది అభ్యర్థులకు 467 మంది పరీక్షకు హాజరయ్యారు.



వికారాబాద్‌లో కొనసాగుతున్న డిజిటల్ సర్వే

వికారాబాద్‌మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి చేపట్టిన సర్వే శరవేగంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన అమృత్ 2.0 సర్వేను సర్వే ఆఫ్ ఇండియా బృందం ఇప్పటికే 70 శాతం పూర్తి చేసింది. ఈ సర్వేతో వికారాబాద్ మున్సిపల్ పరిధితో పాటు, నివాసాలు, భూములు, అటవీ ప్రాంతం, కబ్జాకోరల్లో చిక్కుకున్న స్థలాలను గుర్తించనున్నారు. మరో 20ఏళ్ల వరకూ ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలుకు దోహదపడనుంది. మరో ఐదు రోజుల్లో అధికారులు సర్వేను పూర్తి చేయనున్నారు.

70%



వికారాబాద్ బల్దియాలో పూర్తయిన సర్వే

వికారాబాద్‌లో శరవేగంగా అమృత్ 2.0 డిజిటల్ సర్వే

100 పాయింట్లు గుర్తించిన సర్వే ఆఫ్ ఇండియా

డ్రోన్ల ద్వారా పరిశీలన ..

ఒకేసారి 700 ఎకరాలు సర్వే

మున్సిపాలిటీ పరిధి 32వేల ఎకరాలుగా గుర్తింపు

మరో ఐదురోజుల్లో ముగియనున్న ప్రక్రియ

వికారాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అమృత్ 2.0 డిజిటల్ సర్వే శరవేగంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వేకు రాష్ట్ర వ్యాప్తంగా 20 మునిసిపాలిటీలను ఎంపిక చేయగా అందులో వికారాబాద్ మునిసిపల్ ఒకటి. సర్వేను కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఈనెల 16న కలెక్టరేట్‌లో మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, అధికారులు, స్థానిక నాయకుల సమక్షంలో ప్రారంభించారు. వికారాబాద్ మునిసిపాలిటీలో మొత్తం 34వార్డులుండగా సర్వే ఆఫ్ ఇండియా టీమ్ సర్వే చేపట్టింది. ఈ సర్వేలో ముఖ్యంగా పట్టణం విస్తీర్ణంతో పాటు ప్రభుత్వ, అటవీ భూములు, నివాసాలు, తదితర వాటిని గుర్తించి ఒక బేస్ మ్యాప్‌ను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయనుంది. అనంతరం ఆ వివరాలను స్థానిక మునిసిపల్ అధికారులకు అందజేసి వాటి ద్వారా వికారాబాద్ పట్టణానికి కావాల్సిన అవసరాలతో పాటు కబ్జాలు, ఇతరాత్ర రక్షణకు చర్యలు చేపట్టనున్నారు. సర్వే టీం వికారాబాద్ మునిసిపాలిటీ పరిధి 32వేల ఎకరాలు ఉన్నట్లు గుర్తించింది. ఇందుకోసం రెండు టీమ్‌లుగా ఏర్పడి ఐదు రోజులుగా వికారాబాద్ ప్రాంతంలో డ్రోన్ ద్వారా సర్వే చేస్తున్నారు. ఇందుకోసం నలుగురు సర్వేయర్లుతో పాటు ఇద్దరు డ్రైవర్లు, నలుగురు మల్టీటాస్కింగ్ స్టాఫ్‌తో సర్వే చేస్తున్నారు.

త్వరలో ముగియనున్న ప్రక్రియ

ఇప్పటి వరకు సర్వే ఆఫ్ ఇండియా అధికారులు 70 శాతం సర్వేను పూర్తి చేశారు. ఇందుకోసం 100 పాయింట్లను గుర్తించారు. అక్కడి నుంచి ఒకసారి

మిగతా 8వ పేజీలో...

బోరుబండి దందా!

పాతవాటికి రంగులేసి విదేశాల్లో విక్రయాలు

అక్రమంగా తరలిస్తూ రూ.కోట్లు స్వాహా

చాసిస్, ఇంజన్ నంబర్లకు నకిలీ ముద్రలు

విడి భాగాలతో ఫిట్టింగ్

నగరం నుంచి పరిగి మీదుగా ముంబై పోర్టుకు

అక్కడి నుంచి ఉగాండా, జాంబియాకు తరలింపు

నెలలో 40 నుంచి 45 వాహనాల అమ్మకాలు!

గత నెలలో పరిగిలో పట్టుబడిన వాహనం

ముందుకు సాగని పోలీసుల విచారణ

7



పరిగిలో గతనెల 28వ తేదీన పట్టుబడిన బోరు బండి (ఫైల్)

పాత వాహనాల(బోరుబండ్లు)కు రంగులేసి, విడిభాగాలను మార్చి అక్రమంగా విదేశాలకు తరలిస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. ఇటీవల పరిగిలో పోలీసుల తనిఖీల్లో సెప్టెంబరు 28న ఓ బోరు డ్రిల్లింగ్ వాహనం పట్టుబడింది. ఎలాంటి పత్రాలు లేని ఆ వాహనాన్ని జాంబియా దేశానికి తరలిస్తున్నట్లు గుర్తించారు. అయితే ఈ వ్యవహారంపై పోలీసుల విచారణ జరిపి సూత్రధారులు ఎవరో ఇప్పటివరకు తేల్చలేకపోయారు. ఆలస్యానికి పోలీసులు, ఆర్టీఏ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపిస్తూ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

- పరిగి, అక్టోబరు 23, (ఆంధ్రజ్యోతి)

మూడిళ్లలో చోరీ

బంగారు, వెండి ఆభరణాలు..

రూ.60వేల నగదు అపహరణ

పర్శ్యానాయక్ తండాలో ఘటన

స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

వరుస దొంగతనాలతో ప్రజల బెంబేలు

8



ఓటు నమోదు చేసుకోవాలి

తప్పులుంటే సరిచేయాలి.. రాజకీయ నేతలు సహకరించాలి

తహసీల్దార్ విజయ్‌కుమార్

8



క్లినిక్‌లపై దాడులు

నిబంధలకు విరుద్ధంగా మందుల నిల్వలు

రూ.20వేల డ్రగ్స్ స్వాధీనం

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్

8



వైభవంగా లక్ష్మీనరసింహుడి ఉత్సవాలు

రెండో రోజూ కొనసాగిన ప్రత్యేక పూజలు, హోమాలు

తరలివచ్చిన భక్తులు.. ప్రసాద వితరణ

8





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

పీహెచ్‌సీల్లో మెరుగైన సౌకర్యాలు

కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, పీహెచ్‌సీ వైద్యాధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. ముఖ్యంగా సివిల్ పనులు చేయించాల్సిన అవసరం ఉంటే, వెంటనే ఎస్టిమేట్లు సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

జిల్లాలోని అటవీ, రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సమావేశం హాలులో ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అటవీ, రెవెన్యూ భూముల విషయంలో జాయింట్ తనిఖీలు నిర్వహించి, నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, రాంరెడ్డి, వాసుచంద్ర, తదితరలు పాల్గొన్నారు.

ప్రారంభమెప్పుడో!

ఐదుఎకరాల్లో రూ.6 కోట్లతో నిర్మాణం

పట్టించుకోని అధికారులు

వినియోగంలోకి రాని మత్స్యశిక్షణ కేంద్రం



మేడ్చల్‌లో నిర్మించిన మత్స్య శిక్షణ కేంద్రం

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర మత్స శిక్షణా కేంద్రాన్ని మేడ్చల్‌లో నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి మాత్రం నోచుకోవడం లేదు. మత్సకారుల శ్రేయస్సుకు వివిధ భవనాలు నిర్మించినా వాటిని ప్రారంభించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మేడ్చల్ చెక్‌పోస్టు నుంచి మేడ్చల్‌కు వెళ్లే దారిలో జాతీయరహదారి పక్కనే 5ఎకరాల్లో దాదాపు రూ. 6కోట్లతో రాష్ట్ర మత్స్య శిక్షణ కేంద్రాన్ని నిర్మించారు. ఉమ్మడి ఏపీలో కాకినాడలో మాత్రమే రాష్ట్ర మత్స శిక్షణా కేంద్రం ఉండేది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మేడ్చల్‌లో రాష్ట్ర మత్స్య శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్‌లో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తయై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఆడిటోరియం, ల్యాబ్ భవనం, అడ్మిన్ భవనాలను నిర్మించారు. శిక్షణ సమయంలో ఉండేందుకు హాస్టల్ భవనాన్ని కూడా నిర్మించారు. రాష్ట్రంలోని మత్స్య సంఘాలకు చేపల పెరుగుదల, రోగాలు, ఉత్పత్తి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సంవత్సరానికి మూడు బ్యాచ్‌ల చొప్పున శిక్షణ అందిస్తారు. ముఖ్యంగా ఆక్వా కల్చర్‌పై శిక్షణ ఇక్కడ అందించనున్నారు. రాష్ట్రంలో నీటివనరులు, అనువైన భూములు, అవసరమైన మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉండటంతో మత్స్య సంపదను అభివృద్ధి పరిచి మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ముఖ్యంగా ఆక్వాకల్చర్‌ను సుస్థిర పరుచుటకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. శిక్షణ కేంద్రంలో దాదాపు రూ. 50 లక్షలతో ఆక్వా ల్యాబ్‌లను

మిగతా 8వ పేజీలో...



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎస్పీ నారాయణరెడ్డి

బంట్వారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్ని ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన బంట్వారం పోలీస్ స్టేషన్ సందర్శించి మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని, అంకిత భావంతో పనిచేయాలన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి పలు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధారూరు సీఐ రఘు రాములు, ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి, పాండు, ఆనందంగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కనువిందు

చెరువులో తెల్లగా కనిపిస్తున్నవి తామర పూలు అనుకుంటున్నారా.. లేక ఎండిన చెట్టుకు పూలు పూశాయా అని అనిపిస్తోందా... కాదు కాదు.. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ సమీపంలోని మంబచెరువులో చెట్టుపై వాలిన తెల్ల కొంగలు. బుధవారం సాయంత్రం కొంగలన్నీ వచ్చి చెరువులోని ఎండిపోయిన చెట్టుపై వాలి కనువిందు చేస్తున్నాయి. చుట్టూ పచ్చని పంటపొలాలు మధ్యలో చెరువు అందులో ఎండిన చెట్టుపై వాలిన కొంగలు ఆ మార్గంలో వెళ్లే వారిని అకట్టుకుంటున్నాయి.

పెద్దేముల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి)

గాలివాన బీభత్సం



సుల్తాన్‌పూర్‌తండా వద్ద నేలకొరిగిన వరి చేను

పరిగి రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులతో కూడి మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి పరిగి మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, సొండేపూర్, రూప్‌ఖాన్‌పేట్ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురు గాలులు వీయడంతో సుమారు 50 ఎకరాలకుపైగా వరి చేలు నేల కొరిగాయి. వరి కోతలకు ఇంకా 20 రోజులు పడుతుందని ఇప్పుడే చేలు నేలబారితే పెట్టుబడులు కూడా వస్తాయోరావోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

GRAND RELEASE TODAY FROM 5pm ONWARDS



3డి తెలుగు వర్షన్

మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 5.00,7.00,10.00 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 9.15pm
లక్ష్మీకళ - మూసాపేట్ 6.30,9.40 | విజేతలక్ష్మి - బోరబండ 6.30,9.30

2డి తెలుగు వర్షన్

గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 6.15,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
సుధ - శాలిబండ 6.00,7.00,8.30,9.30,11.00 | మూవీమ్యాక్స్ - హోలా 8.00pm

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ సర్వాపత 70 - కాచిగూడ 6.25,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

2డి ఇంగ్లీష్ వర్షన్

MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,10.30

SONY PICTURES RELEASE THRU NVR CINEMA 9966963111

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00

మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am | మెట్రో 70 - బహదూర్‌పురా
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

MG MOVIES 9989522999

రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన కానుకగా నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే బ్రహ్మాండమైన విడుదల



మలయాళం వర్షన్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,6.15
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm | శ్రీదేవి మాల్ - హుస్నాబాద్ 10.40am

NTR CINEMAS

విజయవంతమైన 13వ రోజు



రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

యాకుత్‌మహల్ - యాకుత్‌పుర 12.30,3.30,6.45,9.45

రేపే బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE



జీహెచ్ఎంకు వినతి పత్రాన్ని అందజేస్తున్న తల్లిదండ్రులు

టీచర్ డిప్యూటేషన్‌ను నిలిపివేయండి

జీహెచ్ఎంకు గ్రామస్తుల వినతి

చౌదరిగూడ ,అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇచ్చిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను నిలిపి వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం జీహెచ్ఎం సునీతకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లేడ్ చౌదరిగూడ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు శైలజ సరూర్‌నగర్ మండలం వనస్థలిపురం జెడ్పీహెచ్ఎస్‌కు వెళ్లేందుకు వచ్చిన అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్‌ను వెనక్కు తీసుకోవాలని కోరారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై వెళ్తే విద్యార్థులకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ అబ్దుల్ జబ్బార్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అనిల్, గ్రామస్తులు ఇస్మాయిల్, నరేందర్, గిరి, శేఖర్, యాదయ్య, రామ్‌లక్ష్మణ్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు సమయ పాలన పాటించాలి

ఆమనగల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విధిగా సమయ పాలన పాటించాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. మేడిగడ్డ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఎంఈవో పాండుతో కలిసి పాఠశాల రికార్డులు, పరిసరాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టడం ద్వారా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అలాగే మేడిగడ్డ నర్సరీని సందర్శించారు. హరితహారం లక్ష్యాల పూర్తికి చొరవ తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను పరిశీలించారు. మిషన్ భగీరథ ఏఈ వాగ్దేవి, కార్యదర్శి వెంకటయ్య, నాయకులున్నారు.

బోరుబండి దందా!

పాతవాటికి రంగులేసి విదేశాల్లో విక్రయాలు

- అక్రమంగా తరలిస్తూ రూ.కోట్లు స్వాహా
- చాసిస్, ఇంజన్ నంబర్లకు నకిలీ ముద్రలు
- విడి భాగాలతో ఫిట్టింగ్
- నగరం నుంచి పరిగి మీదుగా ముంబై పోర్టుకు
- అక్కడి నుంచి ఉగాండా, జాంబియాకు తరలింపు
- నెలలో 40 నుంచి 45 వాహనాల అమ్మకాలు!
- గత నెలలో పరిగిలో పట్టుబడిన బోరు డ్రిల్లింగ్ వాహనం
- ముందుకు సాగని పోలీసుల విచారణ



పరిగిలో పట్టుబడిన బోరుబండి

పరిగి, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): బోరు డ్రిల్లింగ్ వాహనాల(బోరుబండి) దందాతో కొందరు పెద్ద మొత్తంలో కూడబెట్టుకుంటున్నారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో కాలం చెల్లిన, పాతబడిన వాహనాలకు రంగులు వేసి కొత్తవాటిగా ముస్తాబు చేస్తున్నారు. విడిభాగాలను వేర్వేరు చోట్ల కొనుగోలు చేసి అసెంబ్లీ ఫిట్టింగ్‌తో కొత్త వాటిగా తయారు చేస్తున్నారు. అలా వాహనాన్ని తయారు చేయడానికి రూ.60 నుంచి రూ.75 లక్షల వరకు ఖర్చవుతుందని తెలుస్తోంది. అదే వాహనం కంపెనీ నుంచి రావాలంటే రెండు కోట్లకుపైగా ఖర్చవుతుందని చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో తయారీ చేసిన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

ముఠాగా ఏర్పాడి వాహనాల తయారీ

పటాన్‌చెరు, నల్గొండ, పాలమూరు జిల్లాలకు చెందిన కొందరు ఒక ముఠాగా ఏర్పడి ఈ దందా నడిపిస్తున్నట్లు సమాచారం. పోలీసులకు పట్టుబడిన ఈ వాహనంలో పటాన్‌చెరులోని ఓ పేరున్న కంపెనీలో చాసిస్ నంబరు, ఇంజన్ నంబర్లతో పాటు, ప్రొడక్షన్ కంపెనీల పేరుతో ఫెక్ ముద్రలు వేయిస్తున్నట్లు తెలిసింది. అక్కడ నుంచి నగరంలోని వనస్థలిపురంలో పాత వాహనాలు, విడి భాగాలకు రంగులు వేస్తారు. అలాగే మరికొన్ని అసెంబ్లీ ఫిట్టింగ్‌తో బోరు డ్రిల్లింగ్ వాహనాలను కొత్తగా మారుస్తున్నట్లు సమాచారం. ఇలా తయారు చేసిన వాహనాలను షాద్‌నగర్- పరిగి మీదుగా ముంబయి పోర్టు తరలిస్తున్నారు. అక్కడి నుంచి ఆఫ్రికాలోని జాంబియా, ఉగాండ, తదితర దేశాలకు తరలిస్తున్నారు. ఇలా నెలలో 40 నుంచి 45 వాహనాలను తరలిస్తున్నట్లు సమాచారం.

బోరు డ్రిల్లింగ్ వాహనం కొనాలంటే

కొత్తగా బోరు డ్రిల్లింగ్ వాహనాల తయారు చేయాలంటే తయారీ కంపెనీల నుంచి చెస్సు కొనుగోలు చేసి దానిపై కంప్రెషర్ బిగించాలి. ఆ తర్వాత మరో కంపెనీ ఏజెన్సీతో బాడీ తయారు చేయిస్తారు. ఈ క్రమంలో జీఎస్టీ చెల్లించడంతోపాటు, టీఆర్ పొందాల్సి ఉంటుంది. టీఆర్ నంబరు ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సి ఉంటుంది. అయితే పట్టుబడిన వాహనాలకు సంబంధించి కంప్రెషర్‌కు సంబంధించిన ఇన్‌వాయిస్ తప్పా, ఏ పత్రాలు లేవు. అన్నీ సక్రమంగా చేస్తే ఒక్కో వాహనానికి విడిభాగాలతో కలిసి మొత్తం రూ.రెండు కోట్ల వరకు ఉంటుంది. మొత్తం ధరపై 18 శాతం జీఎస్టీ అంటే ఒక్కో వాహనానికి రూ.30 నుంచి రూ.36 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ ఏం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బోరు డ్రిల్లింగ్ వాహనాలను దర్జాగా తమకు నచ్చినట్లు తయారు చేసి అక్రమంగా విక్రయిస్తున్నారు. ఒక్కో వాహనం నుంచి కోటికిపైగానే అక్రమంగా లాభాలు గడిస్తున్నారు.

పెద్దల అండదండలతోనే..

రాజకీయ పెద్దల అండదండలతో ఈ బోరు డ్రిల్లింగ్ వాహనాల అక్రమ తరలింపు జరుగుతున్నట్లు తెలుస్తోంది. తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో ఏకంగా కోట్లలో లాభాలు ఉండడంతో ఈ దందాకు రాజకీయ పెద్దల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు, రవాణ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడిలు ఉన్నందువల్లనే దాగుడు మూతలాడుతున్నారు. మొదట దొరికిన వాహనం గురించి తెల్చకముందే మరో వాహనం పట్టుబడింది. పరిగి పోలీసుల స్వాధీనంలో ప్రస్తుతం రెండు బోరు డ్రిల్లింగ్ వాహనాలు ఉన్నాయి. గతేడాది క్రితం కూడా పరిగిలో ఇలాంటి వాహనాలు పట్టుబడితే రాజకీయ ఒత్తిళ్లతోనే వదిలిపెట్టారాన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా రెండు వాహనాలు పట్టుబడిన తర్వాత కూడా రాత్రి సమయాల్లో ఇంకా ఇలాంటి వాహనాలను పరిగి మార్గాన తరలిస్తున్నట్లు సమాచారం.

విదేశాలకు తరలింపు ఎందుకంటే..

ఇక్కడ కాలం చెల్లిన, అసెంబ్లీ ఫిట్టింగ్‌లతో తక్కువ ఖర్చుకు తయారు చేస్తున్నారు. తెలంగాణలో కొత్త బోరు డ్రిల్లింగ్ వాహనం కొనాలంటే దాదాపు రూ.2 కోట్ల వరకు ఉంటుంది. ఈ దందా నడిపేవారు కాలం చెల్లిన వాహనాలు, పరికరాలతో రూ.60 నుంచి రూ.75 లక్షలకు కొత్త వాహనాలు సిద్ధం చేస్తున్నారు. ఆఫ్రికా, జాంబియా, ఉగాండా దేశాల్లో బోరు డ్రిల్లింగ్ వాహనాలకు బాగా డిమాండ్ ఉంటుంది. ఆ దేశాల్లో బోరు డ్రిల్లింగ్ వాహనాల తయారీ చాలా తక్కువ. ఒక వేళ తయారీ చేసినా రూ.ఐదు కోట్ల వరకు ఖర్చు అవుతుంది. ఇక్కడ రూ.75 లక్షలకు తయారు చేసిన వాహనాలను ఆయా దేశాల్లో రూ.2.50 కోట్ల నుంచి రూ.మూడు కోట్ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఒక ఫీటు డ్రిల్లింగ్‌కు రూ.1,500

అయితే ఆయా దేశాల్లో బోరుబండ్లకు ఇంత డిమాండ్ ఎందుకంటే మన దగ్గర బోరు డ్రిల్లింగ్ ఫీట్‌కు సుమారు రూ.60 నుంచి ప్రారంభవుతుంది. లోతును బట్టి ధర పెంచుతారు. ఆయా దేశాల్లో ఫీటు లోతు డ్రిల్లింగ్‌కు రూ.1500 నుంచి ప్రారంభం అవుతుందట. అందుకే బోరు డ్రిల్లింగ్ వాహనాలకు డిమాండ్ ఉంటుంది. పాతబండ్లను కొత్తగా తయారు చేసిన వాటిని తరలింపనకు రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. పోర్టు నుంచి షిప్‌లో ఆయా దేశాలకు తరలించేందుకు రూ.10 నుంచి రూ.15 లక్షలు, నగరం నుంచి పోర్టుకు తరలించేందుకు వివిధ స్థాయిల్లో మరో రూ.10 లక్షలకుపైగా ముడుపులు ఇస్తున్నట్లు సమాచారం. పోర్టు నుంచి షిప్ తరలింపులో వివిధ రకాల నకిలీ పత్రాలతోనే మేనేజ్ చేసి తరలిస్తున్నట్లు తెలుస్తోంది.



ఎరువుల గోదాంను తనిఖీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్

సకాలంలో సొసైటీకి బకాయిలు చెల్లించండి

డీసీసీబీ చైర్మన్ సత్తయ్య

యాచారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సొసైటీలో రుణాలు తీసుకున్న ప్రతీ రైతు విధిగా సకాలంలో బకాయిలు చెల్లిస్తేనే తోటి రైతులకు రుణాలు ఇవ్వడానికి సాధ్యమవుతుందని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన యాచారం సొసైటీని తనిఖీ చేశారు. ఎరువులు నిల్వచేసిన గోదాంను పరిశీలించి ఏయే రకాల ఎరువులు నిల్వ చేశారని ఆయన సొసైటీ సీఈవో నాగరాజును అడిగి తెలుసుకున్నారు. పాత బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన సీఈవోను ఆదేశించారు. మండలంలో వాయిదా మీరిన అప్పుల వసూళ్ల కోసం త్వరలో 352 మంది రైతులకు నోటీసులు సిద్ధం చేస్తున్నామని యాచారం సీఈవో నాగరాజు వివరించారు. రైతులను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని సత్తయ్య వెల్లడించారు. అనంతరం ఆయనను సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

అధ్యాపకురాలు సునీతకు డాక్టరేట్



ఘట్‌కేసర్, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఈ.సునీత డాక్టరేట్‌ను సాధించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ (ఏ1) సెన్సార్‌ను ఉపయోగించి ఆహార పదార్థాల నాణ్యతను(ఏఎన్ఎన్) ఆర్టిఫిషియల్ రూరల్ నెట్‌వర్క్ ఆధారిత సమర్థత నిర్ధారణపై ఈఈఈ/ఈసీఈ డాక్టర్ వి.కార్తీకేయన్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను డాక్టర్ ఎంజీఆర్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. డాక్టరేట్‌ను సాధించిన సునీతను కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీవీ కృపారెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రవి బొలిమెర, సహచర అధ్యాపకులు, అభినందించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని 10 నెలలు గడుస్తున్నా ఆ ఊసే లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంశీవర్ధన్ రెడ్డి, అరుణ్, వినోద్, వెంకటేష్, వినోద్, ఆకాష్, శివ, తేజ, నితీష్, శ్రావణి లలిత, బాను, ఉపేందర్, బన్నీ, కార్తీక్, బాను ప్రకాశ్ పాల్గొన్నారు.

80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం

అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీఎంఎస్ ట్యాబ్‌పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఎలాంటి అవాంతరాలు లేకుండా ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌కు సంబంధించి 45 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో పీపీసీఎస్-ఐకేపీ-6, పీఏసీఎస్-30, డీసీఎంఎస్-9 చొప్పున తెరవాలని నిర్ణయించినట్లు చెప్పారు. 50 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నులు దొడ్డురకం ధాన్యంను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె చెప్పారు. గ్రేడ్-ఎ రకానికి రూ.2,320(క్వింటాల్‌కు), కామన్ రకానికి రూ.2,300 ప్రతి క్వింటాలుకు మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తామన్నారు.

వేర్వేరు రంగు దారాలతో కుట్టాలి

జిల్లాలో సన్నరకం, దొడ్డురకం వరి రకాలను వేర్వేరుగా పీపీసీలు తెరవనున్నట్లు చెప్పారు. 2.5 ఎంఎం కంటే ఎక్కువ పొడవు, వెడల్పు నిష్పత్తిని కొలవడానికి గ్రేయిన్ కాలిపెర్ పరికరాలను ఉపయోగించడం ద్వారా వరి రకాల నాణ్యతను ధ్రువీకరించాలని తెలిపారు. ఏఈవోల నుంచి ధ్రువీకరణ పొందిన తర్వాత ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. ట్యాగ్ చేశాక మిల్లులకు తరలించాలని ఆమె చెప్పారు. మిల్లుకు పంపే ముందు, పీపీసీ ఇన్‌చార్జీలు కొత్త గన్నీ సంచులపై ఎస్ అక్షరాన్ని గుర్తుపెట్టి, సన్నరకానికి రెడ్ కలర్ దారంతో బ్యాగ్‌లను కుట్టడం, సులువుగా గుర్తించడానికి, దొడ్డురకం ధాన్యానికి ఆకుపచ్చ రంగు దారం తప్పనిసరి అని చెప్పారు. 72 గంటల్లోపు ఏదైనా నాణ్యతకు సంబంధింత సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపి కృష్ణ, డీసీఎస్‌వో జి. శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీలత, డీసీవో సి. సుధాకర్, డీఏవో బి. నర్సింహారావు, డీఎంవో మహ్మద్ రియాజ్, డీఎల్‌ఎంవో పి.శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్లు, డీటీలు, ఏడీఏలు, ఎంఏవోలు, ఏఈవోలు, ఏపీఎంలు, పీఏసీఎస్, డీసీఎంఎస్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



సునీల్‌కుమార్ మృతదేహాన్ని ఆసుపత్రికి అందజేస్తున్న కుటుంబ సభ్యులు

ఆస్పత్రికి సామాజికవేత్త మృతదేహం దానం

మొయినాబాద్ అక్టోబర్ 23(ఆంధ్రజ్యోతి): సామాజికవేత్త స్వచ్ఛంద సేవకుడి మృతదేహాన్ని భాస్కర ఆసుపత్రికి దానం చేశారు. హైదరాబాద్ బోరబండకు చెందిన సునీల్‌కుమార్(56) 12 వంసత్సరాలుగా మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఓ ఇల్లు కొనుగోలు చేసి అందులో గ్రంథాలయం ఏర్పాటు చేశాడు. విద్యార్థులకు బుక్స్ అందజేయడం, ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో పాటు గ్రామంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించేవాడు. బుధవారం ఆయన ఆకస్మికంగా మృతి చెందాడు అయితే తాను చనిపోయిన తరువాత తన శరీరం ఇతరులకు ఉపయోగపడాలనే ఆలోచనతో తన మరణానంతరం తన మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు అందజేయాలని వీలురాశాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆయన మృతదేహాన్ని భాస్కర ఆసుపత్రికి వారికి అందజేశారు.

ప్రతిపాదనల్లోనే ఏసీపీ కార్యాలయం

- డీజీపీ హామీ ఇచ్చినా అమలు కాని వైనం
- ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లు రవిపై ఒత్తిడి



ఆమనగల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. కడ్తాల మండల కేంద్రంలో నూతన పోలీసు స్టేషన్ భవనం ప్రారంభం సందర్భంగా అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ, అప్పటి డీజీపీ అంజన్‌కుమార్ యాదవ్ రెండు మూడు రోజుల్లో కార్యాలయం ప్రారంభిస్తామని తెలిపారు. కొద్దిరోజులకే అసెంబ్లీ ఎన్నికలు రావడం, ప్రభుత్వం, డీజీపీ మారడంతో కార్యాలయ ఏర్పాటు మరుగున పడింది. ఆమనగల్లు, తలకొండపల్లి , కడ్తాల, మాడ్గుల మండలాలను కలిపి ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు పోలీసులు ప్రతిపాదించారు. ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, రాచకొండ కమిషనరేట్ పరిధిలో మాడ్గుల పోలీసు స్టేషన్లు కొనసాగుతున్నాయి. మాడ్గుల పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి మార్చి నాలుగు పోలీసు స్టేషన్లతో కలిపి ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించారు.

పెరుగుతున్న డిమాండ్

కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోకి వచ్చే నాలుగు మండలాలకు గాను ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి పోలీసు స్టేషన్లు షాద్‌నగర్ ఏసీపీ పరిధిలో, మాడ్గుల ఇబ్రహీంపట్నం ఏసీపీ పరిధిలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలనా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కేసుల సందర్భాలలో కమిషనరేట్లు వేర్వేరుగా ఉండడంతో ప్రజాప్రతినిధులకు కూడాఇబ్బందిగా మారింది. ఈనేపథ్యంలో నాలుగు పోలీసు స్టేషన్లను ఒకే కమీషనరేట్ పరిధిలోకి తీసుకువచ్చి ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో పోలీసు శాఖ పరంగా ఆదిశగా గత ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీ మల్లు రవిలపై ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఒత్తిడి తెస్తున్నారు. ఇటీవల పలువురు నాయకులు వారిని కలిసి ఏసీపీ కార్యాలయం ఏర్పాటు గూర్చి వినతి పత్రం అందజేశారు. అయినా స్పందన లేదు. ఈ ప్రాంతం సమీపంలోని ముచ్చర్ల వద్ద పోర్త్ సిటీ ఏర్పాటు నేపథ్యంలో ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయించాలని సీఎ రేవంత్ రెడ్డిని స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీలకు రూ.14.58కోట్లు

ఉమ్మడి జిల్లా గ్రామాలకు నిధులు విడుదల

- వికారాబాద్ జిల్లాకు రూ. 5.58 కోట్లు
- రంగారెడ్డి జిల్లాకు రూ. 7.48 కోట్లు
- మేడ్చల్ జిల్లాకు రూ. 1.51 కోట్లు
- పెండింగ్ వేతనాలు, ఈఎంఐల చెల్లింపులకు అవకాశం



వికారాబాద్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి ప్రతినిధి):నిధుల లేమితో పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారిన విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఎట్టకేలకు పంచాయతీలకు నిధులు విడుదల చేసింది. కనీస నిర్వహణ ఇబ్బందికరంగా మారిన జీపీలకు నిధులు విడుదల చేసింది. పంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనం, ట్రాక్టర్ ఈఎంఐ కూడా చెల్లించలేని విధంగా పరిస్థితి మారిన విషయం తెలిసిందే. పారిశుధ్యం పనులు కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పంచాయతీలకు రూ.14,58,64,610 నిధులు కేటాయించింది. వికారాబాద్ జిల్లాకు రూ.5,58,22,151, రంగారెడ్డి జిల్లాకు రూ.7,48,71,850, మేడ్చల్ జిల్లాకు రూ.1,51,70,609 చొప్పున విడుదల చేసింది.

నిలిచిన అభివృద్ధి పనులు

విడుదల చేసిన నిధులను గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించడానికి, ట్రాక్టర్ల నెల వాయిదాలు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన గత ఫిబ్రవరి నుంచి ఆలనాపాలనా కరువైన విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు నిలిచిపోయినప్పటి నుంచి అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. సర్పంచులు లేకపోవడంతో నిర్వహణ భారమంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ఆదాయ వనరులు ఉన్న పంచాయతీల్లో పాలన సజావుగా కొనసాగుతూ రాగా, మిగతా పంచాయతీల్లో మాత్రం కార్యదర్శులకు తలకు మించిన భారంగా పరిణమించింది.



క్రీడల ప్రారంభోత్సవంలో మద్దిలేటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు

చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎంజేపీటీ బీసీ గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రటరీ మద్దిలేటి

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంజేపీటీబీసీ గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రటరీ మద్దిలేటి సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం చెర్లపటేల్‌గూడ ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఖైరతాబాద్, చంద్రాయణగుట్ట విద్యాలయాల ప్రాంగణంలో బాలికల హైదరాబాద్ జిల్లా స్థాయి క్రీడలు (స్పోర్ట్స్ మీట్) ప్రారంభమయ్యాయి. అండర్-17 క్రీడలు ఈ నెల 25 వరకు, అండర్-14, అండర్- 19 పోటీలు 27 నుండి 29 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ క్రీడలు మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను స్పోర్టివ్‌గా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఏజీవో లక్ష్మయ్య, జిల్లా బీసీ సంక్షేమాధికారి అశన్న, ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ హైదరాబాద్ రీజనల్ కో ఆర్డినేటర్ టి.ఆధిత్యవర్మ, జిల్లా కో ఆర్డినేటర్ కె.వెంకట్రావు, ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఖైరతాబాద్, చంద్రాన్‌గుట్టల ప్రిన్సిపాల్స్ కె.శ్రీలత, బి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలించడంలేదని ప్రజల ఆగ్రహం


కాలనీలో కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్త


చెత్త తియ్యాలని జవానుతో మాట్లడుతున్న కాలనీ వాసులు

తాండూరు, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ సిబ్బంది చెత్తను తరలించడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకున్న చెత్త ఫొటోలను కమిషనర్‌కు పంపినా పట్టించుకోలేదని బుధవారం తాండూరులోని శాంతినగర్ వాసులు సిబ్బంది, అధికారుల తీరుపై మండిపడ్డారు. కాలనీలోని బచ్‌పన్ స్కూల్ సమీపంలో 20రోజుల నుంచీ చెత్త తీయడంలేదన్నారు. ఇక్కడ చెత్త ఎందుకు ఎత్తడం లేదని జవాన్ శ్రీనివాస్‌ను నిలదీయడంతో సిబ్బంది ట్రాక్టర్లలో చెత్తను తరలించారు.

నిర్లక్ష్యం

● పైప్‌లైన్ మరమ్మతులకు గుంత తవ్వి పూడ్చని సిబ్బంది


పూడ్చకుండా వదిలేసిన పైప్‌లైప్ గుంత

తాండూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): తాండూరు పురపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులో పైప్‌లైన్ లీకేజీతో 20 రోజుల నుంచి నీరు పోతోంది. మరమ్మతులకు మున్సిపల్ సిబ్బంది గుంత తవ్వి నామమాత్రంగా పనులు చేసి గుంత పూడ్చకుండా వదిలేశారు. ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే మెయిన్ రోడ్డులో ఈ గుంత ఉంది. రాత్రి వేళలో ప్రయాణికులు, వాహనాలతో రాకపోకలు సాగించే వారు ప్రమాదానికి గురవుతున్నారు. తాగు నీరు వృథా అవుతోంది. మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

క్రైం కార్నర్

నీటి గుంతలో పడి యువకుడి మృతి

మేడ్చల్ టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నీటి గుంతలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మేడ్చల్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కండ్లకోయ శివార్లలోని ఓ తోటలో పనిచేసే మహేష్(21) అనే యువకుడు మంగళవారం రాత్రి అక్కడే ఉన్న నీటిగుంతలో పడి మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కటుంబీకుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే రాత్రి మూడిళ్లలో చోరీ


ఇళ్ల వద్ద బాధితులతో మాట్లాడుతున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

బషీరాబాద్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పర్యానాయక్‌తండాలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు మూడిళ్లలో చోరీ చేశారు. నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకపోయారు. బుధవారం ఉదయం ఇళ్ల యజమానులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.. తండాకు చెందిన పాండు-అనూషబాయి దంపతులు మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి పక్కింటి వృద్ధుడికి చెప్పి వికారాబాద్‌కు వెళ్లారు. ఆదే రాత్రి దొంగలు ఇంటి తాళాలు విరగ్గొట్టి ఐదు తులాల బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. పెట్టెను ఇంటికి దూరంగా తీసుకెళ్లి ధ్వసం చేసి ఆభరణాలు, 40వేల నగదును ఎత్తుకపోయారు. అలాగే రాహుల్ అనే వ్యక్తి ఇంటి తాళం తీసి చొరబడ్డారు. అతడు అక్కడే నిద్రస్తున్నట్లు తెలుసుకొని అతడి సెల్‌ఫోన్ ఎత్తుకపోయారు. అలగే సమీపంలోని శేనిబాయి ఇంటికి వెళ్లి ఇంటి వారు నిద్రిస్తున్న గదికి గొళ్లెంపెట్టి పక్క గదిలోఉన్న బీరువాలోని రూ.20వేల ఎత్తుకపోయారు.చోరీలపై సమాచారం అందుకున్న ఎస్ఐ గఫ్ఫార్ తండాకు చేరకుని పరిశీలించారు. అక్కడి నుంచి వెంటనే తాండూరు డీఎస్పీకి సమాచారం ఇచ్చారు. డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి అక్కడికి వచ్చి విచారించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. వరుగా చోరీలు జరుగుతున్నాయని, తండాల్లో పోలీసు గస్తీ పెంచాలని తండావాసులు కోరుతున్నారు. డీఎస్పీ మట్లాడుతూ దొంగలను త్వరలో పట్టుకుంటామన్నారు. రాత్రుళ్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దాడి ఘటనలో ఏడుగురి రిమాండ్

కులకచర్ల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అంతారంలో మంగళవారం భూ వివాదం, పాతకక్షలతో తన ఇంటిపై దాడి చేశారని చంద్రమౌళి అనే వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి, దాడిలో ముగ్గురిని గాయపర్చిన ఏడుగురిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు. దాడి చేసిన కావలి బసయ్య, రాములు, చెన్నయ్య, అనిల్, శ్రీను, నర్సిములు, తిరుపతయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అటవీ భూమి దున్నిన ఇద్దరిపై కేసు

ధారూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ధారూరు ఫారెస్ట్ రేంజ్‌లో అడవిని దున్నిన ఇద్దరిపై ఫారెస్ట్ డీఆర్‌వో ఫిర్యాదతో కేసు నమోదు చేశామని ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. రాంపూర్ శివారులో గట్టెపల్లితండాకు చెందిన పి.నరేష్, పి.మల్లేశ్‌లు ఎకరా అటవీ భూమిని దున్నారన్నారు. గతంలోనూ అప్పటి డీఆర్‌వో వీరిపై ఫిర్యాదు చేశారన్నారు. అటవీ భూమిలో నరేష్, మల్లేశ్‌లు వేరుశనగ పంట వేశారని తెలిపారు. ప్లాంటేషన్ మొక్కలను ధ్వంసం చేశారని డీఆర్‌వో హేమ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

వ్యక్తి అదృశ్యం


నెనావత్ చాప్లా

బంట్వారం(కోట్‌పల్లి), అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన సంఘటన కోట్‌పల్లి పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం.. మద్గుల్ తండాకు చెందిన నెనావత్ చాప్లానాయక్(60)ఈ నెల 17న వారి ఎడ్లను తోలుకొని పొలానికి వెళ్లాడు. కంకణాలపల్లి తండాలోని తన కూతురు వద్దకు వెళ్తానని పొలం పక్కవారికి చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. కొడుకు రవి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్లినిక్‌లపై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు


క్లినిక్‌లలో స్వాధీనం చేసుకున్న మందులు

మేడ్చల్ టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): క్లినిక్‌లలో అక్రమంగా మందులు నిలువ చేసి రోగులకు విక్రయిస్తున్న ఆర్ఎంపీల క్లినిక్‌లపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి రూ.20వేల విలువ చేసే మందులు సీజ్ చేశారు. డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హేమలత, మౌలిక రైడ్ చేశారు. మేడ్చల్‌లో ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా తమ క్లినిక్‌లలో మందులు నిల్వచేసి రోగులకు విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించామని అధికారులు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి


చిట్లపల్లిలో అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ అధికారులు

కొడంగల్ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా నాబార్డ్ డీడీఎం అఖిల్, ఏపీజీవీబీ రీజినల్ కార్యలయ అధికారి రంగస్వామిలు అన్నారు. బుధవారం చిట్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యత-విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని ఏపీజీవీబీ కొడంగల్ బ్రాంచ్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ భవిష్యత్తు ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి బీమా యెజన వంటి పథకాలను వినియెగించుకోవాలని సూచించారు. డిజిటల్ బ్యాంక్ వ్యవహారాల్లో పాయింట్లు, ఏటీఎం సదుపాయాలు ఇతర సమాచారాలు బ్యాంక్ నుంచి లభిస్తాయన్నారు. ప్రజలు డిపాజిట్లు, విత్‌డ్రాలు బ్యాంకులోనే కాకుండా ఏటీఎంలలోనూ చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ సురేష్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కిరణ్‌కమార్, ఫీల్డ్ ఆఫీసర్ బాలాజీ, బ్యాంక్ మిత్ర సునంద, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ ధ్యేయం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.బుధవారం యాలాల మండలం హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఎమ్మెల్యే సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. సీఆర్ఆర్ గ్రాంట్ కింద మండల పరిధి గ్రామాలకు రూ.15.12 కోట్లు మంజూరు చేసి రోడ్లు వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతీ పేదకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను వర్తింపజేస్తామన్నారు. గ్రామంలో 100మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, నాయకులు భీమప్ప, అక్బర్ బాబ, అమృత య్య, హన్మంతు, బి.నర్సింహులు, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసహకారంతో అభివృద్ధికి చర్యలు

బషీరాబాద్: ప్రజల సహకారంతో పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మైల్వార్‌లో బస్‌షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బషీరాబాద్-జీవన్గి నుంచి కరణ్‌కోట్ వరకు రూ.30కోట్లతో బీటీ రోడ్డు, రూ.6.2 కోట్లతో మరో మూడు రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. స్థానికులు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో నవాంద్గీ ప్యాక్స్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కలాల్‌నర్సింహులుగౌడ్, లక్ష్మణ్‌రావు, ఎం.రోహిత్, బిచ్చిరెడ్డి ఖాలేద్, పి.సుధాకర్‌రెడ్డి, రామునాయక్, శంకర్‌రెడ్డి, బాస్పల్లి శ్రీనివాస్ రెడ్డి, సాయిల్‌గౌడ్, పవన్‌ఠాగూర్, విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల వారు సామరస్యంగా మెలగాలి


మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అన్ని మతాల ప్రజలు సామరస్యంగా ఉండి విద్వేశాలకు పాల్పడే వారి ఆగడాలను అరికట్టాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం మేడ్చల్‌లోని ఓం శివసాయి ఫంక్షన్ హాల్లో వివిధ మతాల పెద్దలతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. విద్వేశాలు పెంచే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. మసీదుల్లో, ఆలయాల వద్ద, చర్చీల వద్ద ఇతర ప్రార్థనా స్థలాల వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రార్థన స్థలాలకు రక్షణ కల్పించేందుకు పోలీసు నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రార్థన స్థలాల వద్ద ఎవరైనా అనుమానితులు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే వారిని పోలీసులు, ప్రభుత్వం ఉపేక్షించరని హెచ్చరించారు. శాంతి భద్రతలకు సంబంధించి ఏమైనా సమస్యలున్నాయని అని స్థానికులను అడిగారు. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, గ్రామాల మతపెద్దలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

బొడ్రాయికి వార్షిక పూజలు


నాభిశిలకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కీసర, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కీసరలో నాభిశిల(బొడ్రాయి)కు గ్రామస్తులు బుధవారం వార్షిక పూజలు నిర్వహించారు. బొడ్రాయిని ప్రతిష్ఠించి ఏడాది పూర్తయిన సందర్భంగా అర్చకులు, గ్రామపెద్దలు, కులవృత్తుల అధ్వర్యంలో బొడ్రాయికి పూజలు నిర్వహించారు. వచ్చే ఆదివారం గ్రామదేవతలకు బోనాలు సమర్పించాలని అర్చకులు తెలిపారు.

వైభవంగా లక్ష్మీనృసింహుడి ఉత్సవాలు

పరిగి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పరిగిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉత్సవాలు బుధవారం రెండోరోజు వైభవంగా జరిగాయి. ఉదయం హోమం, నవతలత స్వపనం, మూల మూర్తులకు అభిషేకం తదితర పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు ఎదిరె పద్మ-కృష్ణ, జయశ్రీ-నరేందర్ దంపతులు హోమాన్ని నిర్వహించారు. పురోహితులు సిద్ధాంతి పార్థసారథి, మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్ పాల్గొని పూజలు నిర్వహించారు.

వాల్యానాయక్ తండాలో గోర్ సిక్వాడి


గౌర్ సిక్వాడి కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన నాయకులు

కులకచర్ల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): చౌడాపూర్ మండలం వాల్యానాయక్ తండాలో బుధవారం గోర్ సిక్వాడి కార్యక్రమం నిర్వహించారు. యువతకు సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజోద్ధరణకు చేసిన కృషిని, సేవలపై వివరించారు. హిథీరాంబాపు, లాకిసబంజారా, గురులోకాలాల్ నాయకుల గురించి వివిరంచారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ గోబ్రియనాయక్, గంగ్యానాయక్, చందర్, మోతీలాల్, సింధు, రెడ్యా, రాంచందర్, పాండు తదితరులు పాల్గొన్నారు. వాపోతున్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి



ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పక తీసుకోవాలని ఘట్‌కేసర్ సీఐ పరశురాం తెలిపారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో మాట్లాడు తూ దీపావలి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఫైర్‌వర్క్స్ దుకాణాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఆలయాలపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొడంగల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కోట్రకె లక్ష్మీనారాయణ, రవీందర్‌నాయక్, కూర వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆలయాలపై జరిగిన దాడులను నిరసిస్తూ బుధవారం కొడంగల్‌లోని వినాయక చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎస్సై సత్యనారాయణలకు వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ తరచూ హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హిందూ వాహిని, బీజేపీ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ చలో కలెక్టరేట్ నిర్వహించింది. ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా బకాయిలు చెల్లించలేదని, విద్యార్థులకు కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆందోళన

ప్రజలకు నాణ్యమైన తాగునీరందించాలి


నీటి నాణ్యతను పరిశీలించే విధానాన్ని వివరిస్తున్న ట్రైనర్

పెద్దేముల్/నవాబుపేట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సరఫరా చేసే తాగునీరు నాణ్యమైనదై ఉండాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం వాటర్‌మెన్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మిషన్‌భగీరథ ఏఈఈ అఖిల్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండల పరిషత్‌లో వాటర్‌మెన్‌కు నాలుగు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు చేతిపంపులు మరమ్మతులపై నేర్పించారు. రెండో రోజు బోరు మోటార్లు, మూడో రోజు పైప్ లైన్ లీకేజీలుంటే సరిచేయడంపై నేర్పించారు. నాలుగోరోజు వాటర్ క్లోరినేషన్ చేసే విధానంపై వివరించారు. ఏఈఈ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని చెప్పారు. క్లోరినేషన్‌తో బ్యాక్టీరియా చనిపోతుందని తెలిపారు. నవాబుపేటలో వాటర్‌మెన్‌కు శిక్షణ నిర్వహించారు. బుధవారం చివరి రోజు తాగునీటి పరీక్ష ఏ విధంగా చేయాలి, విద్యుత్ మరమ్మతుల గురించి శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో భగీరథ తాగునీటి సరఫరాలో చిన్న చిన్న సమస్యలను చేయాలని ఎంపీడీవో అనురాధ తెలిపారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వాటర్‌మెన్‌కు మిషన్ భగీరథ అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఈఈ చల్మారెడ్డి, డీఈ విజయ్‌కుమార్, ఏఈ సాయినాథ్, రాకేశ్, శిక్షకులు ఫయాజ్, రాములు, ఉదయ్‌రావు, మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


నవాబుపేట: శిక్షణ పొందిన వాటర్‌మెన్‌కు సర్టిఫికెట్ల అందజేత

ప్రహరీ నిర్మాణానికి నిధుల కోసం స్పీకర్‌కు వినతి



ధారూరు, అక్టోబరు 23(అంధ్రజ్యోతి): ధారూరులోని ఉర్దూ మీడియం పాఠశాలకు, ఈద్గా చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులివ్వాలని నగరంలోని బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబిన్ అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాసిన లేఖను బుధవారం స్పీకర్‌కు ఎంఐఎం మండలాధ్యక్షుడు మోహిజ్ ఖురేషి అందజేశారు. స్పీకర్ స్పందిస్తూ నిధుల మంజూరుపై పరిశీలించాలని కలెక్టర్‌కు రాసిన లేఖను మో హిజ్ కలెక్టర్‌కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలకు ప్రహరీ లేక పాఠశాల ఆవరణలో పందులు, కుక్కలు సంచరిస్తూ అవరణను అపరిశుభ్రం చేస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు కూడా అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే సర్వే నంబరు 15లో ఉన్న నిజాం కాలం నాటి ఈద్గాకు కూడా ప్రహరీ నిర్మాణం అవసరం ఉందని ఆయన అన్నారు. వీటి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, బహదూర్‌పుర ఎమ్మెల్యే ద్వారా స్పీకర్‌ను కోరామని వివరించారు.

రిటైర్డ్ ఎంఈవోను పరామర్శించిన మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురైన రిటైర్డ్ ఎంఈవో, పరిగి నాల్గో వార్డు కౌన్సిలర్ వారాల రవీంద్ర తండ్రి రాంచంద్రయ్యను బుధవారం మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి పరామర్శించారు. ఎంఈవోగా అందించిన సేవలు గుర్తుచేశారు. రాంచంద్రయ్యకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తంగా ఉండాలని సూచించారు. పరామర్శించిన వారిలో మునిసిపల్ చైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, నాయకులు ఆర్. ఆంజనేయులు, బి.ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

క్రీడా పోటీలో చైత్ర ప్రతిభ

తాండూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఎస్ఎఫ్ఐ సంస్థ నిర్వహించిన రూబిక్స్ క్యూబ్ రాష్ట్రా స్థాయి పోటీల్లో తాండూరుకు చెందిన కందుకూరి రాజ్‌కుమారి-వాణి దంపతుల కూతురు చైత్ర అండర్-14 విభాగంలో 41సెకండ్లలో టాస్క్ పూర్తిచేసి మూడోస్థానంలో నిలిచింది. చైత్ర తాండూరులోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది.

18ఏళ్లు నిండిన వారంతా ఓటు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదవ్వాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదయ్యేలా రాజకీయ నాయకులు తోడ్పాటు అందించాలని కోరారు. జాబితాల్లో తప్పులుంటే బూత్ లెవల్ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 9, 10 తేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, డీటీ అనిత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

70శాతం సర్వే పూర్తి

(5వ పేజీ తరువాయి)

డ్రోన్ ద్వారా 700 ఎకరాలు ఒకే సారి సర్వే చేస్తున్నారు. గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను గుర్తించిన తరువాత ఆ డ్రోన్ అక్కడి వరకు వెళ్లి తిరిగి ఏ పాయింట్ నుంచి డ్రోన్ ఎగిరిందో అక్కడికే చేరుకుని సర్వే పూర్తి చేస్తారు. అయితే సర్వే ఈ నెల 28వ తేదీతో ముగియనుంది. మున్సిపాలిటీ పరిధి 32వేల ఎకరాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన వివరాలను బేస్ మ్యాప్ పూర్తి చేసి ఉన్నతాధికారులకు ఈ సర్వే బృందం అప్పగించనుంది.

గుర్తించనున్న కబ్జాలు

వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డుల్లో చాలా చోట్ల పార్కుస్థలాలు, శ్మశాన వాటికలు కబ్జాలకు గురైనా అందుకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు లేక పోవడంతో సంబంధిత శాఖల అధికారులు సైతం చూసీచూడనట్లుగా వదిలేశారు. ప్రస్తుత సర్వేతో స్పష్టమైన గ్రౌండ్‌రిపోర్ట్ వస్తే కబ్జాల ఎక్కడ జరగాయో తేలనుంది. దీంతో కబ్జా కోరల్లో ఉన్న స్థలాలను కూడా మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది.

తప్పుల తడకగా 2017 మాస్టర్ ప్లాన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికారాబాద్ జిల్లా కేంద్రం మాస్టర్ ప్లాన్ రూపొందించారు. అయితే మ్యాప్ తప్పుల తడకగా ఉండడంతో అధికారులు తల పట్టుకున్నారు. వికారాబాద్‌లో ఏదైనా భూమిని గుర్తించాలంటే అది ఇండస్ట్రియల్ జోన్‌లో అయినా లేదా గ్రీన్ యార్డు పరిధిలో అయినా ఉండడంతో అధికారులు అభివృద్ధి చేయాలంటే అనువైన స్థలం దొరకక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత అమృత్ 2.0సర్వే పూర్తి అయితే 20ఏళ్ల వరకూ వికారాబాద్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవచ్చు.

భవిష్యత్తుకు ప్రణాళిక

అమృత్ 2.0సర్వే వికారాబాద్ ప్రాంత భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్రంలోని 20 మునిసిపాలిటీల్లో ఈ ప్రాజెక్ట్ చేపట్టి సర్వే చేయాల్సి ఉండగా మొదట వికారాబాద్ మునిసిపాలిటీలోనే ప్రారంభమైంది. ఈ సర్వే ద్వారా అధికారులు పూర్తి గ్రౌండ్ రిపోర్ట్ సిద్ధం చేసి ఇస్తే భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవచ్చు. అభివృద్ధి పనులు చేపట్టడంతో ఈ ప్రాంతం విస్తరించనుంది. అభివృద్ధికి ప్రభుత్వ పూర్తి సహకారం అందిస్తుంది.
- మంజులరమేష్, మునిసిపల్ చైర్‌పర్సన్

ప్రారంభమెప్పుడో!

(5వ పేజీ తరువాయి)

కూడా ఏర్పాటు చేస్తున్నది. మత్స్యసాగుబడి ద్వారా రైతులకు సాంకేతిక సలహాలు, సూచనలిచ్చి ఆక్వా రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ అందేలా చూడటం, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ల ద్వారా వ్యాధుల పర్యవేక్షణ, నివారణ తదితర అంశాలపై సంఘాల వారికి శిక్షణ ఇస్తారు. ఆక్వాలో ఉత్పన్నమయ్యే సామాజిక ఆర్థిక విషయాలు, సాంకేతిక అంశాలు, ఆక్వాసాగుకు అవలంబించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో అలంకరణ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉండేది. అక్వేరియంలో పెంచుకునే రంగురంగుల చేప పిల్లలను ఉత్పత్తి చేసి విక్రయించేవారు. కొన్ని సంవత్సరాల తరువాత ఈ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మూసేశారు. తెలంగాణ ఏర్పాటు తరువాత మత్స్యకారుల శిక్షణ కేంద్రాన్ని నిర్మించారు. అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తయినప్పటికీ టీఎస్ఎఫ్‌టీఐ ప్రారంభానికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వంలోనే ప్రారంభించాల్సి ఉన్నా అనివార్య కారణాలతో పలుమార్లు వాయిదా పడింది. ప్రస్తుత ప్రభుత్వమైనా టీఎస్ఎఫ్‌టీఐని ప్రారంభించి మత్స్యకారులను అందుబాటులోకి తీసుకురావాలని మత్స్యకారులు కోరుతున్నారు.

సంక్షిప్తంగా..

● **కొడంగల్ రూరల్:** మండలంలోని రుద్రారం నుంచి కొడంగల్‌కు విద్యార్థులకు సరిపడే బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ రుద్రారం నుంచి టేకుల్‌కోడ్, అన్నారం, అంగడిరైచూర్, లక్ష్మీపల్లి, చిట్లపల్లి, సంగాయిపల్లి గ్రామాల విద్యార్థులు కొడంగల్‌కు వచ్చేందుకు సరిపడే, సమయానికి బస్సులు లేవన్నారు. ఆర్టీసీ అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రుద్రారం నుంచి కొడంగల్‌కు రోజూ రెండు బస్సులను నడపాలన్నారు.

● **కులకచర్ల:** ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డితో కలిసి ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. రోగులతో, డాక్టర్ వాజియొద్దీన్‌తో మాట్లాడారు. వైద్య సిబ్బంది డ్యూటీకి సరిగ్గా రావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయని, సరైన సేవలందించాలన్నారు. ఇక్కడ పనిచేయడం ఇష్టం లేకుంటే వెళ్లిపోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

● **తాండూరు:** తాండూరుకు మంజూరైన ఈఎస్ఐ డిస్పెన్సరీకి అవసరమైన భవనాల కోసం ఈఎస్ఐ అధికారులు పరిశీలించారు. బుధవారం తాండూరు పాత మున్సిపల్ కార్యాలయం, గాంధీనగర్‌లోని ఎస్సీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. గదులు, ఖాళీ స్థలాలు, పార్కింగ్‌కు స్థలం, ఆరు బెడ్ల ఆస్పత్రి ఏర్పాటుకు అనువైన గదులు, విద్యుత్, నీటి సౌకర్యాం, రవాణా వ్యవస్థలు ఉన్నాయా? లేవా? అని ఈ బృందం పరిశీలించింది.

● **కొడంగల్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. 19న అప్పాయిపల్లికి చెందిన పర్వీన్‌బేగం ఖాతా నుంచి రూ.90వేలు కాజేయడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. డయల్ 1930కు ఫిర్యాదుతో వెంటనే పర్వీన్‌బేగం ఖాతా నుంచి ట్రాన్స్‌ఫర్ అయిన డబ్బులను హోల్డ్ చేయించామన్నారు. బుధవారం ఆమె డబ్బు బ్యాంక్ ఖాతాలో జమ చేయించామన్నారు. ఎస్సై జీవీ.సత్యనారాయణ, హెడ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

● **బంట్వారం:** మండల పరిషత్తులో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీవో రాములు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కొందరు కూలీలతో కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టి చెత్తను తొలగించామన్నారు.